# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 27 జనవరి, 2025 | పేజీలు : 08


## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి



**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చూడాల్సిన భాద్యత అధికారులందరిదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. ఆదివారం నాడు కలెక్టర్ క్యాంప్ కార్యాలయం ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో వర్గ ,కుల మత బేదాలు, లేకుండా ప్రజలందరకి సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఈసందర్భంగా విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాదురి జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకే సంక్షేమం



### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :**మెదక్ జిల్లాలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలును ప్రారంభించడం జరిగిందని మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం మెదక్ మండలం బాలనగర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను లాంఛనంగా కలెక్టర్ ప్రారంభించారు. ఆయా పథకాల కింద అర్హులైన లబ్దిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు లబ్ధి పొందడానికి బాలనగర్ గ్రామ ఎంపిక కావడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు నిర్ణయం తీసుకున్నాడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఆహోర్నిశలు పనిచేస్తుందని నూతనంగా ప్రారంభించిన నాలుగు పథకాలు అర్హులైన లబ్ధిదారులకు నిరంతర ప్రక్రియ కొనసాగుతాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. మెదక్ ఆర్డీఓ రమాదేవి, హౌసింగ్ పీడీ మాణిక్యం, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



### సోతుకు ప్రవీణ్ కుమార్
### సిపిఐ పట్టణ కార్యదర్శి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**భూపాలపల్లి పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక భగత్ సింగ్ కాలనీ పార్టీ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని ఆమోదించి అమలు చేసినటువంటి రోజు కాబట్టి ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలను దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని, ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని చదువుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా మన పరచడంలో విఫలమైందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాదని మనువాద రాజ్యాంగాన్ని తీసుకొచ్చే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. విలువలు, సమాన హక్కులు, అన్ని మతాలకు స్వేచ్ఛ, మనుషులను మనుషులుగా చూడడం ఇవన్నీ కూడా భారత రాజ్యాంగం ద్వారానే రావడం జరిగింది అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాత రాజు సతీష్, కోరిమి సుగుణ, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, తాళ్ల పోశం, రవి, తిరుపతి, యాకుబ్, గోలి లావణ్య, వనిత, రజిత, స్వరూప, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకందాం

### సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ వరంగల్ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంపై జాతీయ జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకందాం అని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేశారని అన్నారు. ఈడి, సిబిఐ, న్యాయవ్యవస్థలను తన పంజరంలో చిలుకలుగా మార్చుకొని ప్రతి పక్ష పార్టీల నాయకులపై వినియోగిస్తూ దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. చివరకు అంబేద్కర్ అందించిన రాజ్యాంగం స్థానంలో మనస్మృతిని ప్రవేశ పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గ ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మ ణ్, జిల్లా సమితి సభ్యులు ఎండి అక్బర్ పాషా, లాదల్ల శరత్, నాయకులు సుంకరి భవాని, వనం సౌందర్య, జట్టు విజయలక్ష్మి , చిట్యాల సువర్ణ, ధూమాల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# పుల్లూరుబండ జాతరకు ఏర్పాటు

### మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ఈ నెల 28 నుండి జరిగే సిద్దిపేట మండలం పుల్లూరు బండ జాతరకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు సూచించారు. దేవాలయ వంశపారంపర్య అర్చకులు గ్రామ నాయకులతో ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో హరీష్‌రావు చేతుల మీదుగా బండ జాతర ఆహ్వాన పత్రికను అందేచేశారు. 28 నుండి 31 వరకు జాతర ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఈసందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండ అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.భక్తులకు 24 గంటలు తాగునీటి వసతి, అత్యవసర చికిత్స అందించేందుకు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. బండపై ఉన్న గుండాల్లో స్నానాలు చేసే భక్తులకు ఏలాంటి ప్రమాదం జరుగకుండ తగిన రక్షణ ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం కలుగకుండ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పుల్లూరు బండ లక్ష్మి నర్సింహస్వామి క్షేత్రం స్వయంగా వెలిసాడని,మహిమాన్మితమైందన్నారు. ఇప్పటికే 3.50 కోట్లతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అలయ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు కృషిచేస్తారన్నారు. ఈకార్యక్రమంలో వంశపారపర్యఅర్చకులు కలకుంట్ల రంగచార్యులు, వెంకట నర్సింహచార్యులు,కృష్ణమాచార్యులు,మాజీ సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె నరేష్‌గౌడ్, కుంచం లత వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్ అక్క సకలమ్మ చిత్రపటానికి నివాళి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ సోదరి సకలమ్మ ఇటీవల హైద్రాబాద్‌లో మరణించడంతో ఆమె కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మహబూబాబాద్ మాజీ ఎంపి మాలోత్ కవిత ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సకలమ్మ చిత్రపటానికి పూలమల వేసి నివాళులర్పించారు. సకలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని వారు ప్రార్థించారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయం

### మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** ప్రజా సంక్షేమద్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండల పరిధిలోని బొక్కల గూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాలను ప్రారంభించడంతో పాటు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 30 మంది లబ్ధిదారులకు 1,26,000 రూపాయలు, రేషన్ కార్డులు లబ్ధిదారులు 108, రైతు భరోసా 347 మందికి 851 ఎకరాలు రూపాయలు 51లక్ష 5వేల 224, ఇందిరమ్మ ఇండ్లు 91 మంది లబ్ధిదారులకు నేరుగా అందజేశారు. హనుమకొండ జిల్లా ఎలా అయితే అభివృద్ధిలో ముందుకు వెళుతుందో వరంగల్ జిల్లా కు కూడా ఎక్కువ నిధులు కేటాయించి జిల్లా ను వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవి అడిషనల్ కలెక్టర్



సంధ్యారాణి, వివిధ శాఖల జిల్లా, మండల, గ్రామ ఆర్డర్స్ అధికారులు, వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, గ్రామ పార్టీ అధ్యక్షుడు భాషా, నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉండి దేశాభివృద్ధికి కృషి చేయాలి

### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉండి దేశ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరాజేందర్‌రెడ్డి హాజరయ్యారు. తొర్రూరు, పాలకుర్తి మార్కెట్ కమిటి చైర్మన్‌లు తిరుపతిరెడ్డి, మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు జలగం కుమార్, కమ్మగాని నాగయ్య, భార్గవ్, పెనుగొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం రసాబసాగా సాగింది. ఆదివారం మండల పరిధిలోని వెంకటాపూర్ ఆర్ గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అయితే మధ్యాహ్నం ఒంటి గంటకి ప్రత్యేక అధికారి సాయిబాబా, మండల అధికారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సుజిత లక్ష్మారెడ్డి సమావేశానికి హాజరవుతున్నారని అప్పటివరకు కార్యక్రమాన్ని ప్రారంభించొద్దని, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గుప్త, మాజీ ఎంపీటీసీ గుంజేరి ప్రవీణ్ కుమార్, డిఆర్ఎస్ నాయకులు పట్టుబట్టారు. దీంతో అధికారులకు కాంగ్రెస్ వర్గీయులకు టిఆర్ఎస్ నాయకులకు మాటలు యుద్ధం నడిచింది. పోలీసులు కలగజేసుకొని ఇరువర్గాలను శాంతింపజేశారు. అయితే కార్యక్రమం కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించాలని డిఎల్పిఓ సాయిబాబా తెలపడంతో బిఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డారు లబ్ధిదారులు సమావేశ వేదికపై పేర్లు చదివినప్పటికీ ఎవరిని వెళ్లకుండా అడ్డుకున్నారు. ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరయ్యారు అధికారుల తీరును కాంగ్రెస్ నాయకుల రాద్ధాంతాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు.



పార్టీలు రాజకీయాలు చేస్తే నష్టపోయేది ప్రజలే అని అలాంటి ప్రజలకు నష్టం జరిగితే తాను చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈలోగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి సభా స్థలికి చేరుకొని లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందించే క్రమంలో ప్రోటోకాల్ రగడ నెలకొంది. సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఎమ్మెల్యేగా నేనే ధృవపత్రాలు అందిస్తానని అనడంతో ఇద్దరి మధ్య చిన్నపాటి ఘర్షణ చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహాసిల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ జహీర్, ఆర్ఐ శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు గ్రామస్తులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలోని ఆయా గ్రామా పంచాయతీలలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయం వద్ద నరేష్ ఎంపిడివో సితారామవ్వ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ పోచయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య అధికారి వికాస్ ఎం ఇ ఓ కార్యాలయం వద్ద మండల విధ్యాఅదికారి గురునాథ్, సంతోష్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుశీల గ్రామపంచాయతీ వద్ద సెక్రెటరీ అరుణ్ అయా పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా జెండావిష్కరణ చేశారు నాయకులు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అర్హత గల ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందిస్తామని మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలలో భాగంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అధికారులు అందజేశారు. మండల పరిధిలోని నడుమితాండ పంచాయతీ లో ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 20 మంది రైతు భరోసా, 10 రేషన్ కార్డ్, 14 ఆత్మీయ భరోసా, 9 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు ఆయా గ్రామాల లబ్ధిదారులకు అందజేశారు. తాసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో చంద్రశేఖర్, మండల సూపరింటెంట్ శంకర్, నడిపితాండ స్పెషల్ ఆఫీసర్ రఘునాథ్, ఏవో రాజేష్, ఎంఈఓపాల్గొన్నారు.

## ప్రజలు హర్షించేలా పోలీస్ విధులు నిర్వహించాలి

### జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్పి కిరణ్ ఖరే జిల్లా పోలీసు కార్యాలయం లో జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందికి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ, రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో దేశం అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామని, ఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం అని ఎందరో మహనీయులు ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా మనం స్వేచ్ఛ, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడు దశాబ్దాలలో భారతదేశం అన్ని రంగాల్లో ఘనంగా



ప్రగతి సాధించిందని, ఆర్థిక వృద్ధి, సాంకేతిక వృద్ధి, సామాజిక పురోగమనం సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డిఎస్పీలు, సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిపిఓ ఏవో ఫర్హాన, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ దే విజయం

### మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** రాబోయే రోజుల్లో వచ్చే ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీదే విజయమని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం లేదని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిలు స్పష్టం చేశారు. ఆదివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తో కలిసి మున్సిపల్ కౌన్సిలర్లకు పదవి కాలం ముగియడంతో పార్టీ కార్యాలయంలో మెదక్, రామాయంపేట, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లను పూలమాలలు, శాలువాలు మెమంటోతో ఘనంగా సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ, గత పదేళ్లలో కెసిఆర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. పల్లె ప్రగతి పట్టణ ప్రగతి గ్రామాలను మున్సిపల్ వార్డులను ఎంతో సుందరంగాతీర్చిదిద్దమన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ ఇంచార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు జగపతి కృష్ణారెడ్డి, రామాయంపేట, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లు పల్లె జితేందర్ గౌడ్, అశోక్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు భీమరి కిషోర్, విశ్వం, మామిళ్ళ ఆంజనేయులు,మెదక్ నర్సాపూర్ మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ సదాశివపేట :** సిపిఐ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ కార్యాలయం ముందు ఆదివారం జాతీయ జెండాను సిపిఐ పట్టణ కార్యదర్శి పి. వినోద ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పలాలు అందరికి దక్కిన రోజు ఈ దేశానికి నిజమైన గణతంత్ర దినోత్సవం అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏటేశ నాయకులు శంకరప్ప ,చంద్రశేఖర్ ఆ లక్ష్మి పూలమ్మ, ముస్తఫా ,పాండు, మహబూబ్ అలీ సాదిక్ అలీ జ్యోతి వెంకట్ యాదమ్మ అనుసూయ, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లుపల్లిలో సంక్షేమ పథకాలపై పైలెట్ ప్రాజెక్ట్..



**ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలపై పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఆదివారం సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎల్లుపల్లి గ్రామాన్ని ఎంచుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎడిఎ పద్మ,తహసీల్దార్ సలీంలు పాల్గోని గ్రామప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశాన్ని వినిపించారు. అనంతరం నాలుగు పథకాల అర్హుల లిస్టును ప్రకటించారు. ప్రతి పథకంలోని అర్హులు,అనర్హులైన లిస్టును గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. లిస్టులో పేర్లు రాకుండా ఉన్న గ్రామస్తులు అభ్యంతరాలు తెలుపుతూ కారణాలు చెప్పాలని పట్టుబట్టగా,అధికారులు లిస్టులో పేరు ఎం దుకు రాలేదో వివరించారు. అర్హత కలిగి లిస్టులో పేరు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని,అనివార్య కారణాల వలన లిస్టులో రాకపోతే మళ్లీ పరిశీలించి నిజంగా అర్హులని తేలితే ప్రభుత్వానికి రెఫర్ చేస్తామని తెలిపారు. అనంతరం అర్హులకు ప్రోసిడింగ్ కాఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మార్టిన్ లూథర్,ఎంపిఒ వేణుగోపాల్,ఎంఎఒ శ్రీనాథ్,డిటి ఉదయశ్రీ,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## సిపిఐ కార్యాలయంలో జెండావిష్కరణ



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి మాజీ ఎంఎల్ఎ సిహెచ్ రాజారెడ్డి జెండావిష్కరణ చేశారు బిఆర్ఎస్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పల్లా రాజేశ్వర్‌రెడ్డి జెండావిష్కరణ చేశారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ పోకల జమున, కౌన్సిలర్ బండ పద్మ, చేవెల్లి సంపత్, ఊడుగుల కిష్టయ్య, పగిడిపాటి సుధా సుగుణాకర్‌రాజు, వాంకుడోతు అనిత, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, పసుల ఎబెల్, బండ యాదగిరిరెడ్డి, చేవెల్లి సంపత్, మధు, నర్సింగరావు, తిప్పారపు విజయ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జెండావిష్కరణ చేశారు. భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంతో కాంగ్రెస్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. సిసి ఉపాధ్యక్షులు గంగం నర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, బాల్‌రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, కౌన్సిలర్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు శ్రీకారం

## లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అందజేత



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** సంక్షేమ పథకాల అమలులో అవకతవకలకు తావుండదని జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. ఆదివారం మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు,నూతన ఆహార భద్రత కార్డు, రైత భరోసా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో అధికారులు దరఖాస్తులు స్వీకరణ చేపట్టిన నేపథ్యంలో గ్రామ గ్రామాన సందడి వాతావరణం నెలకొంది కాగా దరఖాస్తుల స్వీకరణ దరఖాస్తుదారుల జాబితా ప్రకటనలో కొంత గందరగోళ పరిస్థితి నెలకొన్నా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు పథకాల అమలుకు శ్రీకారం చుట్టిననేపథ్యంలో మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో అధికారులు ప్రజాపాలన ప్రారంబోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పథకాలకు ఎంపికైన లబ్దిదారులకు మంజూరీ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా చర్యలు చేపట్టామని ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసామని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నూటికి నూరు శాతం అర్హులకు మాత్రమే అందేలా చర్యలు చేపడుతున్నామని ప్రజలు ఆందోళన చెందవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ వెకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## అజయ్‌కి సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని రాఘువరెడ్డి పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంగ శ్రీలత కుమారస్వామి దంపతుల చిన్న కుమారుడు వంగ అజయ్‌పై చదువుల కొరకు లండన్ వెళ్తున్న సందర్భంగా రాఘవరెడ్డిపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, జిల్లా నాయకులు శ్రీనివాస్, మండల నాయకులు వంగ ప్రభాకర్, కోరే చందు, నూనేటి రమేష్, అల్లం ఓదెలు, నానవేణ రాజు, యువనాయకులు దాసరపు శ్రవణ్, రేణుకుంట్ల సుధాకర్, బండారి రామోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని 17 గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయల్లో గ్రామ గ్రామన ఘనంగా 76వ ఘనముగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం జరుపుకున్నారు. ధర్మసాగర్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సదానందం, ఎంపిడివో కార్యలయంలో ఎంపిడివో అనిల్ కూమార్, ప్రభుత్వ దావఖానలో డాక్టర్ గురు ప్రసాద్,స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఎచ్‌ఒ ప్రవీన్‌కుమార్, రాజకీయ నాయకులు ప్రజసంఘాల నాయకులు యువతీ యువకులు ఘనంగా జరుపుకున్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

### టేకుమట్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్

**ప్రజాపక్షం/టేకుమట్ల :** ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ సభలలో ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టి పై వస్తున్న వ్యతిరేకత చూసి కాంగ్రెస్ నేతలు పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ దుష్ట పాలనకు పరిష్కారం బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలు ఇప్పటి తెలంగాణలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం గురించి మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకొని ఆచరణాత్మక ప్రణాళికలతో వారి భవిష్యత్తును బంగారు బాటలు నడిపిస్తూ పాఠశాల పేరు తెలంగాణ రాష్ట్రం నలదిక్కులవ్యాపించేలా చేయాలని ఆకాంక్షించారు. అన్ని మతాలకు సమాన గౌరవం దక్కేలా చూడటం ఏ ప్రత్యేక మతం రాజకీయ లేదాసామాజిక కోణంలో ఆధిపత్యం చెలాయించ కుండా చూడటం ఆ రాజ్యాం బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు భూదాత అయిన గోలి పాపిరెడ్డి ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యన కుమారులు గోలి ఆనంద రెడ్డి, గోలి సుదర్శన్ రెడ్డి, గోలి పురుషోత్తం రెడ్డి లను శాలువాలతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ గాజుల అరుణ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు భాష బోయిన కుమారస్వామి, నేదునూరి సునీల్, ఎర్ర ప్రకాష్, గంగిళ్ళ మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాడి రామకృష్ణారెడ్డి, గోలి వెంకట రంగారెడ్డి, బొద్దిరెడ్డిశ్రీకాంత్ రెడ్డి, రేణికుంట్ల దుర్గాప్రసాద్, బన్నీ యాదవ్, ఎర్ర నాగరాజ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ

### ముగిసిన రెండు రోజుల శిక్షణ శిబిరం




**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** యువత మత్తుకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని కాకతీయ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర, వరంగల్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారంతో కాకతీయ యూనివర్సిటీలో మాథెమాటిక్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్‌లో మత్తు, మాదకద్రవ్యాల నియంత్రణపై ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంపిక చేయబడిన 25 మంది యువతీ యువకులకు రెండు రోజుల నుండి జరుగుతున్న శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ అధ్యక్షత వహించగా, శిక్షణ పొందిన యువతీ యువకులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కువగా యువత ఉన్న దేశం భారతదేశం అని, యువత తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, ఎంతో శక్తి యుక్తులు ఉన్న యువత వారి నైపుణ్యాలను వ్యక్తిగత జీవితానికి, కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడే విధంగా మలుచుకోవాలని, మత్తుకు మాదకద్రవ్యాలకు అలవాటు పడి వాటికి బానిసలై భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్స్‌గా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ వళ్ళాల పృథ్విరాజ్ వివిధ రోల్ ప్లేస్, చాట్ ప్రజెంటేషన్ ద్వారా కమ్యూనిటీ మొబైలైజేషన్ పై అవగాహన కల్పించారు. యాంటీ నార్కోటిక్స్ సిఐ రవీందర్ మాట్లాడుతూ పిపిటి ప్రెజెంటేషన్‌తో యువతకి మాదక ద్రవ్యాలు తీసుకుంటే ఏలాంటి అనర్ధాలు జరుగుతాయో వివరించడం జరిగింది. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్, హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువతను కోరారు. క్షేత్ర పర్యటనలో భాగంగా యువతీ యువకులు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ సైకియాట్రిస్టు డిపార్ట్మెంట్ లోని డాక్టర్ సాయికిరణ్, ప్రొఫెసర్ మురళి, డాక్టర్ నవీన్ పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న డ్రగ్స్ అడిక్టెడ్ రోగులను సందర్శించి డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలు గురించి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ భారవి శర్మ, హాస్టల్స్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.పి. రాజ్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, నెహ్రూ యువ కేంద్ర సూపర్డెంట్ బానోతు దేవిలాల్, న్యాయవాది బానోతు మహేందర్, యాస్మీన్ బి ఈ డి కళాశాల అధ్యాపకులు సింగారం ప్రవీణ్ , టీమ్ లీడర్ చిట్యాల రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి శిక్షణ పొందిన 25 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### వరంగల్ ప్రెస్ క్లబ్లో అధ్యక్షుడు వేముల నాగరాజు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** 76వ గణతంత్ర్య వేడుకల సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో అధ్యక్షుడు వేముల నాగరాజు జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం అతిథులతో కలసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా వేముల నాగరాజు మాట్లాడుతూ క్లబ్ గౌరవ సభ్యులకు ఫిబ్రవరి మొదటి వారం నుండి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించనున్నామని ప్రకటించారు. క్లబ్ లో సభ్యత్వం లేని వారు ఏదైనా సమాచారం కోసం వస్తే అభ్యంతరం లేదని, కానీ పదే పదే వచ్చి క్లబ్ వాతావరణాన్ని చెడగొడితే ఊరుకోబోమని హెచ్చరించారు. అర్హత ఉన్న వర్కింగ్ జర్నలిస్టులైన క్లబ్ సభ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ పూర్వ బాధ్యులు, వివిధ యూనియన్ల నాయకులు పీవీ మదన్ మోహన్, పిన్నా శివకుమార్, గడ్డం కేశవమూర్తి, గడ్డం రాజిరెడ్డి, శ్రీ రాం రాంచందర్, మసకపురి సుధాకర్, తోట సుధాకర్, అర్షం రాజ్ కుమార్, తడక రాజ్ నారాయణ, కంకణాల సంతోష్, మ్యాడం రజినీకుమార్, బూరం ప్రశాంత్, తాల్లపల్లి వేణు, ప్రెస్ క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీనివాస్, కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, అల్లం రాజేష్ వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మటి శ్రీకాంత్, ఎండీ నయీం, ఆంజనేయులు@అంజి, సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు పుట్టినరోజు సందర్భంగా క్లబ్ హాలో జర్నలిస్టుల మధ్య కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించారు.

## గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ నగరంలోని హంటర్ రోడ్‌లో గల గ్రీన్ వుడ్ పాఠశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ జి. భరద్వాజ నాయుడు, చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలని, నవభారత నిర్మాతలుగా విద్యార్థులు దేశం కోసం తమ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ హక్కులను దుర్వినియోగం చేయకుండా దేశం పట్ల నిబద్ధతతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలను అద్భుతంగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.ఎన్.సి.సి విద్యార్థులు నిర్వహించిన పెరేడ్, యోగాసనాలు ఆహుతులను విశేషంగా ఆకర్షించి అలరించాయి. ఈ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన, పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు డైరెక్టర్లు బహుమతి ప్రధానం చేసి విద్యార్థులను అభినందించారు. అలగే పిల్లలందరికీ మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో జిఎం. ప్రభు కుమార్, ప్రధానోపాధ్యాయురాలు మంజులాదేవి, డీన్, రవీందర్, వైస్, ప్రిన్సిపల్ శ్రీకాంత్, ఏసిఓలు, హర్షవర్ధన్, శైలజ, ఎకడమిక్ అడ్వైజర్ రాజేశ్వరి, ఏ, ఓ, మురళి, హెచ్.ఆర్, వాసు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం










**ప్రజాపక్షం/వాజేడు :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ములుగు జిల్లా వాజేడు మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు, కళాశాలలో జాతీయ జెండాను ఎగరవేసి జేజేలు పలికారు. జాతీయ గీతాన్ని ఆలపించి గౌరవ వందనం చేశారు. తదానంతరం మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. వాజేడు మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ శ్రీనివాస్, సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు అంజయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయ, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వర్లు, వైద్యశాలలో డాక్టర్ మధుకర్ జాతీయ జెండాను ఎగరవేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. నాగారం పాఠశాల విద్యార్థులు భారత్ మాత మహాత్మా గాంధీ తెలంగాణ తల్లి వేషాధారణలో చిన్నారులు అందరిని ఆకట్టుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది.

**గణపురంలో..** గణపురం మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మధుర కవి సత్యనారాయణ స్వామి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రేఖ అశోక్‌లు జెండా ఆవిష్కరించగా 17 గ్రామ పంచాయతీల్లో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ భాస్కర్, పశువైద్యశాలలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అనూష, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ వెంకట రమణ, సహకార పరపతి సంఘంలో చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయాధికారి దేశబోయిన ఐలయ్య, ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్ఎంలు దేసు సతీష్ కుమార్, దూలం కుమారస్వామి, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ లు ఉడుత సాంబయ్య యాదవ్,ల్యాదల్ల కృష్ణ, రవి, అన్నా జాన్, కచ్చకాయల సతీష్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, బిజేపీ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ఊర నవీన్ రావు, అంబేద్కర్ భవన్ లో శనిగరపు రాజేందర్, తిక్క సంపర్, సొన్నాయిల వెంకటేష్, ఆయా కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాల వేసి జాతీయ పతాకం ఆవిష్కరించిన అనంతరం స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కుమారస్వామి, సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, చెల్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ కావటి రవీందర్, పంచాయతీ కార్యదర్శులు ముక్కెర హేమంత్, ఉమ్మల్ల విజేందర్, సాయిని రమేష్ కుమార్, రాకేష్,షఫీ,నాగమణి, గౌతమి, వివిధ పార్టీల నాయకులు విడిదినేని అశోక్, చోటేమియా, నారగాని దేవేందర్ గౌడ్, నడిపెల్లి మధుసూధన్ రావు,అయిలేని రాంచంద్రారెడ్డి,మోటపోతుల శివశంకర్ గౌడ్,కటుకూరి శ్రీనివాస్,మార్నేని ఉపేందర్ రావు,సుంకరి సుధాకర్ రెడ్డి, పొలుసాని లక్ష్మీ నరసింహారావు, పోరెడ్డి పూర్ణ చంద్రా రెడ్డి, బైరగాని కుమారస్వామి గౌడ్, పెంచాల రవీందర్, మార్త సుధాకర్ గండు శ్రీధర్, హఫీజ్, పంచాయతీ కార్యదర్శులు ముక్కెర హేమంత్, ఉమ్మల్ల విజేందర్, సాయిని రమేష్ కుమార్, రాకేష్, షఫీ, నాగమణి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

**మహాదేవపూర్‌లో..** మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాలు,పాఠవాలలో జాతీయ పతాకాన్ని అవిశ్వరించారు.ముందుగా మహానీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యలయంలో తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ వెకటేశ్వర్లు,ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ చంద్రశేఖర్,పోలీస్టేషన్‌లో సిఐ రాంచందర్ రావు,సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ రాధికా రెడ్డి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,ప్రభుత్వ పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,గ్రీన్‌వుడ్ పాఠశాలలో కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు లింగంపెల్లి శ్రీనివాస్ రావు,బిజేపీ పార్టీ అధ్యక్షుడు రాంషెట్టి మనోజ్,ప్రెస్ క్లబ్‌లో జిల్లా నాయకుడు వెంకటేశ్ జాతీయ జెండాను ఆవిశ్కరించారు.

**చిట్యాలలో..** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాలలో, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నల్లబెల్లి హేమ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తొడుపునూరి జయ శ్రీ, పోలీస్ స్టేషన్లో ఎస్సై గన్నమనేని శ్రావణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్లో ఏఎంసి చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి,బిజెపి ఆధ్వర్యంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, గౌడ్ జూనియర్ కాలేజీలో శ్రీదేవి, అలాగే మండలంలోని అన్ని గ్రామాలలోనీ పంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు, తదితర సంఘాల నాయకులు, ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు జెండా ఆవిష్కరించి జరుపుకున్నారు.

## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న గణపురం ఎస్ఐ అశోక్



**ప్రజాపక్షం/గణపురం :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. అవార్డును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డిల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా గణపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్ఐ రేఖ అశోక్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంస పత్రం అందుకున్న అధికారులు



**ప్రజాపక్షం/చిట్యాల :** మండలంలోని ఉత్తమ ఉద్యోగులుగా చిట్యాల తహశీల్దార్ నల్లబెల్లి హేమ, ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద, వెలుగు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి, ప్రభుత్వ గౌడ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, గంగాధర్ రాజు లు మండలంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ కారే, చేతులమీదుగా ఈ ప్రశంస పత్రాలను అధికారులు అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగులుగా అధికారులు ఈ ప్రశంస పత్రాలు అందుకున్నందుకు గాను మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ జర్నలిస్ట్ ఐలన్నకు.. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం



**ప్రజాపక్షం/చిట్యాల :** రాష్ట్ర ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును అందుకున్న అవార్డు గ్రహీత ప్రజాపక్షం పాత్రికేయుడు కాట్రేవుల ఐలన్నను 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్యాల ప్రెస్ క్లబ్" ఆధ్వర్యంలో ప్రెస్ మిత్రులు ఐలన్నకు శుభాకాంక్షలు తెలిపి గుర్తుగాను ఫోటో మెమోరియబుల్ ను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రామ్ మాట్లాడుతూ చిట్యాల ప్రజాపక్షం రిపోర్టర్ కాట్రేవుల ఐలయ్య రాసిన వార్త కథనాలకు ప్రజాపక్షం యాజమాన్యం గుర్తించి రాష్ట్ర ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు ఇచ్చినందుకుగాను 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రెస్ క్లబ్ లో మా సహచర జర్నలిస్టులందరూ కలిసి సన్మానించడం జరిగిందని మా మిత్రుడు సీనియర్ జర్నలిస్టు ఐలయ్య మెరుగైన వార్త కథనాలు సమాజానికి మరిన్ని అందించాలన్నారు. ప్రెస్ మిత్రులు, మాజీ సీనియర్ జర్నలిస్టులు చింతల రమేష్, శృంగారం రంగచార్యులు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి చింతల మహేందర్, కోశాధికారి వెల్దండి సత్యం, ముఖ్య సలహాదారుడు పుల్ల రవితేజ, ప్రచార కార్యదర్శి గుర్రం శంకర్, కమిటీ సభ్యులు చింతల రాజశేఖర్, కోడెల సదానందం, బోల్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బాలయ్య అభిమానుల స్వీట్ల పంపిణీ

**ప్రజాపక్షం/నెక్కొండ :** సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించడంతో ఆదివారం గణతంత్ర దినోత్సవం రోజు వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయలలో నందమూరి బాలకృష్ణ అభిమానులు స్వీట్లు పంపిణీ చేశారు. అఖిలభారత నందమూరి అభిమాన సంఘాల ఉమ్మడి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేసు లక్ష్మణ్ మాట్లాడుతూ, తండ్రికి తగ్గ వారసుడుగా నటనలో తనకంటూ ఒక ప్రత్యేకతను తెలుగునాట అభిమానులకు చూపించారని, ప్రకటించి గౌరవించిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి నందమూరి బాలకృష్ణ అభిమానుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. నెక్కొండ తహసిల్దార్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కార్యక్రమంలో, నగర గ్రామ పంచాయతీ కార్యాలయంలో, పిఎసిఎస్ సహకార సంఘం బ్యాంకులో, పోలీస్ స్టేషన్‌లో, సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో అభిమానులు స్వీట్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు ఎం.నరసింహారెడ్డి, గరికపాటి రామ్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన గొల్ల బుద్ధారం విద్యార్థులు

### కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్న విద్యార్థులు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** 76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడింగ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే డిఈఓ రాజేందర్, అడిషనల్ కలెక్టర్లు విజయలక్ష్మి, అశోక్ కుమార్, సాంస్కృతి కార్యక్రమాలలో 10 పాఠశాలలు పాల్గొనగా వీటిలో ఐదు ప్రభుత్వ, ఐదు ప్రైవేటు పాఠశాలలు పాల్గొనగా దానిలో మొదటి స్థానాన్ని జెడ్పిహెచ్ఎస్ గొల్ల బుద్ధారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల రవీందర్ రెడ్డి, డాన్స్ మాస్టర్ రాజేష్ కుమార్ రూపొందించిన బోనాల పండుగ, ఎల్లమ్మ పాట పలువురిని ఆకర్షితులను చేసి, ఎమ్మెల్యే పోతరాజులతో ఫోటో దిగి అభినందించడం జరిగింది. ఈ సంస్కృతి కార్యక్రమంలో ప్రాచీన కాలంలోని బోనాల జాతర ఎల్లమ్మ పండుగ మరియు ప్రాచీన సంప్రదాయం వేషధారణ నృత్య ప్రదర్శన బోనాలు గొర్రెపోతులు పోతరాజులు కొరడాలు కోడి పుంజులు విద్యార్థుల వేషధారణలు పలువురిని ఆకర్షించి మంత్రముగ్ధులను చేయడమే కాకుండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. దీనికి ఆకర్షించి ఎస్పీ కిరణ్ ఖరే వారి సతీమణి ప్రత్యేక ఆకర్షణగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోత రాజుల వేషధారణ మరియు గొర్రెపోదుల విన్యాసాలు ప్రాంగణంలోని ప్రతి ఒక్కరిని ప్రభావితం చేయడం జరిగింది. ఇంత మంచి కార్యక్రమం ఒక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించి మారుమూల ప్రాంతమైన అటవీ ప్రాంతంలోని పల్లె సంస్కృతులను కాపాడడంలో భాగంగా విజయాన్ని సాధించి చక్కటి నృత్య ప్రదర్శన ఇచ్చిన ప్రధానోపాధ్యాయులు మండల రవీందర్ రెడ్డి, వారి ఉపాధ్యాయ బృందాన్ని అధికారులు ప్రశంసా పత్రం, మెమొంటోతో ఘనంగా సత్కరించారు.

## ఘనంగా సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద బిజేపి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు, మంథని నియోజకవర్గ ఇంచార్జి చందుపట్ల సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలను బిజేపి మండల అధ్యక్షుడు రాంషెట్టి మనోజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘణంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేసారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పాలు పంపిణీ చేసిరు.అనంతరం మండల అధ్యక్షుడు మనోజ్ మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలో చందుపట్ల సునీల్ రెడ్డి మంచికి మారుపేరని ఎవరికి ఏ ఆపద వచ్చినా తానున్నానని ముందుగా స్పందించే నాయకుడు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఆకుల శ్రీధర్,మండల మాజీ అధ్యక్షుడు సిరిపురం శ్రీమన్నారాయణ, బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు లింగంపెల్లి జోగేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి పొట్లసిరి శ్రీకాంత్,బిజేపీ నాయకులు కొక్కు శ్రీనివాస్, అడప లక్ష్మి నారాయణ, లింగంఎల్లి వంశీధర్ రావు, వెకటేష్, రాజశేఖర్, సంతోష్, నాగరాజు, సాయి, మహేష్, ఎబివిపి కార్యకర్తల, సోషల్ మీడియా బల్ల శ్రావణ్ పాల్గొన్నారు.

# హామీలే కాదు అమలుపరిచేది ప్రభుత్వమే



## సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/చిట్యాల :** హామీలు ఇవ్వడం కాదు అమలుపరిచేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని గత ప్రభుత్వము ది ఊకదంపుడు మాటలే కానీ పనిచేయలేదని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని ముచ్చినపర్తి గ్రామంలో ప్రజాపాలనలో నాలుగు సంక్షేమ పథకాల గ్రామసభలలో భాగంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలుపరిచే విధంగా ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందే విధంగా కృషి చేస్తుందని గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ఇప్పుడు ఊకదంపుడు మాటలు మాట్లాడుతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ చిన్నయ్య, స్థానిక తహశీల్దార్ నల్లబెల్లి హేమ, ఎంపీడీవో తోడుపునూరి జయశ్రీ, ఏఎంసి చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ,ఎంపీఓ ఐత రామకృష్ణ, ఆర్ఐ భాస్కర్ల రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, నాయకులు చిలుకల రాయకోమురు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఏకు రవీందర్, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పాపిరెడ్డి, నల్ల బుజ్జన్న పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**టేకుమట్లలో..:** రాష్ట్రంలోని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలో కేంద్రంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి శైలజ, తాహసిల్దార్ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి కళ్యాణి, ఆర్ఐ సంతోష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి తిరుపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిప్పరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, శాస్త్రల కిరణ్, టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలుగూరి అనిల్, బ్లాక్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం, కత్తి సంపత్, గుణ గంటి మహేందర్, కొయ్యల చిరంజీవి, మోతె రాజమౌళి, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్, వంగ నరేష్ , ఎలబోయిన రాజేందర్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

### పిసిసి మెంబర్ మున్నారు కిషన్

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలోని గజవాడ గ్రామలో ఆదివారం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలు అన్ని అందిస్తుంది పిసిసి మెంబర్ మున్నారు కిషన్ అన్నారు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఆత్మీయ భరోసా రైతు భరోసా రేషన్ కార్డులు మంజూరి పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హుత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయన్ని ఏ, ఎస్, మల్లయ్య ఇది నిరంతర ప్రక్రియ అన్ని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మల్లేశం ఎంపిడివో సితారామ్య తాసిల్దార్ నరేష్ వ్యవసాయ అధికారి జావిద్ జగన్మోహన్ సింగ్ ఫోన్ నెంబర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబరావు తదిలరులు ఉన్నారు

# గర్భాలయంలో వీడియో చిత్రీకరణపై ఈఓపై వేటు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం గర్భాలయంలో గత సోమవారం ఆలయ ద్వారాలు మూసి భక్తి పాట చిత్రీకరించిన ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. వీడియో చిత్రీకరణపై విపక్ష బిజేపి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో ఈ ఘటనపై స్పందించిన దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు ఎట్టకేలకు ఆలయ ఈఓ మారుతిపై వేటు వేసింది. కాళేశ్వరం ఆలయ ఇంచార్జి బాధ్యతల నుండి మారుతిని తొలగిస్తూ దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ జ్యోతి ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయంలో ఇంచార్జి ఈఓగా పనిచేస్తున్న మారుతి స్థానంలో గతంలో ఇక్కడి ఆలయంలో పనిచేసిన పూర్తి స్థాయి ఈఓ, ప్రస్తుతం కొండవటంచ ఈఓగా ఉన్న మహేష్ కు కాళేశ్వరం ఆలయ ఈఓ బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.

# సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/పాపన్నపేట :** అర్హులందరికీ సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం పాపన్నపేట మండలం పొడ్చన్‌పల్లి తాండలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలు లాంచనంగా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని మండలాల్లో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని నూరు శాతం ఆ గ్రామంలో ఈ నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. భూమిలేని నిరుపేద, ఉపాధి హామీ పథకంలో 20 రోజులపాటు పనిచేసిన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా, అర్హత గల వారికి రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం తో కూడిన వీడియో క్లిప్పింగ్ ప్రదర్శించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా పథకాల అమలు చేయడం లక్ష్యంగా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో తహిసిల్దార్ సతీష్ కుమార్, ప్రత్యేక అధికారి, సురేష్, ఎంపీడీవో విష్ణువర్ధన్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, మల్లప్ప, ఆరేపల్లి రాజశేఖర్, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య బీమా..

### మాజీ ఎంపీటీసీ లతా వెంకటేష్ గౌడ్



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మండల కేంద్రమైన మనోహరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ప్రతిక్షణం గ్రామ అభివృద్ధి కొరకు వారి ఆరోగ్యాలు సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని, గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ ఎంపిటిసి లతా వెంకటేష్ గౌడ్, పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి ఇస్కో టోకీయ కంపెనీ ద్వారా 17 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య భీమా చేయించి బాండ్ పేపర్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ లతా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, ఆరోగ్య భీమా లో భాగంగా ప్రమాదవశాత్తు పారిశుద్ధ్య కార్మికులు మరణిస్తే 6 లక్షల రూపాయలు, అంగవైకల్యం పొందుతే 3 లక్షల రూపాయలు, ఆరోగ్య చికిత్స కొరకు 1 లక్ష రూపాయల భీమా అదే విధంగా బాండు పేపర్లను చేయించి వారికి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రూప గౌడ్, మండల మైనారిటీ అధ్యక్షులు జావిద్ పాషా, సాయిరాం, సాయిబాబా గౌడ్, అజయ్ కుమార్ గౌడ్, ఆదిల్ పటేల్, అజయ్, యాదగిరి గౌడ్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీలో విజేతలకు బహుమతులు ప్రదానం



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో బాల్‌రాజు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నీలో వంశీ11టీం మొదటి బహుమతి గెలుపొందగా,రెండవ బహుమతి చాంబర్ టీం దక్కించుకుంది. గెలుపొందిన టీం సభ్యులకు బాల్‌రాజు కృష్ణమూర్తి మొదటి బహుమతి గా 8 వేలు,రెండవ బహుమతిగా 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి,తరిగొప్పుల స్వామి,కొలిమి బిక్షపతి,బాబు,సంతోష్‌రెడ్డి,రమేష్,సత్తయ్య,ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** భారతదేశ ప్రజలంత తల ఎత్తుకొని సగర్వంగా గర్వించదగిన టివంటి గొప్ప రాజ్యాంగం మన దేశానిదని సిద్దిపేట జిల్లా నాయిబ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కొండూరి సతీష్ కుమార్,ధూల్మిట్ట మండల తహశీల్దార్ సింహాచలం మధుసూదన్, ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డిలు అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ధూల్మిట్ట మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ పంచాయితీలో తహశీల్దార్ సింహాచలం మధుసూదన్, ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎచ్ఎం కరునాకర్ రెడ్డి, నాయిబ్రాహ్మణ సంఘం ఆద్వర్యంలో కొండూరి సతీష్ కుమార్, ఉమ్మడి మద్దూరు మండల పోలీస్టేషన్‌లో ఎఎస్ఐ నర్ర విజయ్‌కుమార్‌లు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

# అన్ని వర్గాలను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం..

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు



**ప్రజాపక్షం/రామాయంపేట:** గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని దామరచెర్వులో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో చౌదరి సుప్రబాత్‌రావు, రమేష్‌రెడ్డి, దేమె యాదగిరి, సుందర్‌సింగ్, అల్లాడి వెంకటేశం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కుర్తివాడ పాఠశాలకు ప్లే గ్రౌండ్ మెటీరియల్ బహుకరణ



### డా॥ బుర్ర కిరణ్ గౌడ్‌ను అభినందించిన గ్రామస్తులు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండల పరిధిలోని కుర్తివాడ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన ప్రముఖ రేడియాలజిస్ట్ డా॥ బుర్ర కిరణ్ గౌడ్ సుమారు 35 వేల రూపాయల విలువగల ప్లే గ్రౌండ్ పరికరాలు ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అందజేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెగ్యా నాయక్, ఉపాధ్యాయులు జనార్ధన్, శ్రీనివాస్, మల్లేశం గౌడ్, లావణ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజా ఎంపీటీసీ రమేష్ గౌడ్, రిటైర్డ్ హెడ్మాస్టర్ కొత్తూరి రాజయ్య, గ్రామ నాయకులు శ్రీనివాస్, చంటి తదితరులు ఉన్నారు.

# మెదక్ మెడికల్ కాలేజీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ పట్టణంలో ఉన్న మెడికల్ కళాశాలలో 76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ రవీందర్ కుమార్ మువ్వన్నెల జెండాను విష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎంతోమంది అమరుల త్యాగ ఫలితంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రచన వల్ల దేశం పలు అభివృద్ధి కార్యక్రమాలలో ప్రపంచంతో పోటీ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జయ, రవి, శాంత కుమారి,అయేషా, సుమంత్, అనుషా, శ్రీవిద్య, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం అసోసియేషన్ నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సమ్మిరెడ్డి, కార్యదర్శి సహోదరిరెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, మాజీ జిల్లా అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో బోర్ నర్సాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి చిట్యాల నరేష్ తల్లి చిట్యాల మంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ ఆదేశాలతో బోరు నర్సాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ ఆధ్వర్యంలో నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కెజిల బియ్యం 3వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూగల రమేష్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా వారియర్స్ మూగల రాము, సాధనపల్లి రవి, బోడ మహేష్, మూగల రాము, చిట్యాల రవీందర్, కేశవులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీతలు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని వివిధశాఖలలో ప్రభుత్వఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు రెవెన్యూ శాఖనుండి డిప్యూటి తహశీల్దార్ జి వేణుగోపాల్,పోలీస్ శాఖనుండి హెడ్ కానిస్టేబుల్ కె ఉప్పలయ్య,డిఆర్‌డిఎ నుండి ఎపిఎం సిహెచ్ జయసుధ,విఒఎ పి పద్మ లకు ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్య,వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా చేతుల మీదుగా ప్రశంశా పత్రాన్ని అందుకోవడం జరిగింది వేలేరు మండలం నుండి వివిధ శాఖలలో ఉత్త మ ఉద్యోగఅవార్డు అందుకున్న వారిని వేలే రు మండల ప్రజలు ప్రశంశించగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉందని పలువురు తెలిపారు.

## స్పెషల్ బ్రాంచ్ రాజుగౌడ్‌కు ఉత్తమ అవార్డు

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట స్పెషల్ బ్రాంచ్ వింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న శివ్వంపేట స్పెషల్ బ్రాంచ్ పోలీస్ కానిస్టేబుల్ రాజుగౌడ్‌కి ఉత్తమ సేవా అవార్డు లభించింది. మెదక్‌లో జరిగిన గణంత్ర్య వేడుకల్లో కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, అడిషనల్ ఎస్పీ మహేందర్ చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్



**ప్రజాపక్షం/టేకుమట్ల:** ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ సభలలో ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టి పై వస్తున్న వ్యతిరేకత చూసి కాంగ్రెస్ నేతలు పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నారాని ఆయన అన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ దుష్ట పాలనకు పరిష్కారం బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలు ఇప్పటి తెలంగాణలో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం అవుతున్న ప్రభుత్వం ఎలా నడపలో చేత కాక ప్రతిపక్ష పార్టీల మీద విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల్లో మాయమాటలు చెప్పి మహిళలను మోసం చేసిన దొంగ కాంగ్రెస్ వచ్చే ఎన్నికలలో మహిళలు చేతిలో చావు దెబ్బ తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయలతో పాటు వివిధ ముఖ్య కూడళ్ళలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పోలీస్ స్టేషన్ లో దాసరి సుధాకర్ జాతీయజెండా ఆవిష్కరించారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ విజయలక్ష్మి జెండా ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనిత జెండా ఆవిష్కరించారు. పశు సంపద ఉప కేంద్రంలో పశు వైద్యాధికారి దాసరి శంకర్ జెండా ఆవిష్కరించారు. ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు బొంగుని నరేష్ గౌడ్ జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో టౌన్ అధ్యక్షుడు పెరుమండ్ల క్రాంతి జెండా ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సట్ల రవి జెండా ఆవిష్కరించారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు జెండా ఆవిష్కరించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మచ్చ ప్రభాకర్ జెండా ఆవిష్కరించారు. మండలంలోని ప్రైవేట్ పాఠశాలలో జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వివిధ దేశ నాయకుల వేషధారణతో భాజా భజేంద్రులతో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ భారత గణతంత్ర దినోత్సవం



**గూడూరు/ప్రజాపక్షం:** మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు 76వ భారత గణతంత్ర వేడుకలను ఆదివాంర గూడూరు మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. గూగూరు తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు స్వేత, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ వీరస్వామి, గూడూరు పోలీస్టేషన్‌లో ఎస్ఐ ఫణిధర్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి బండి అశోక్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ నిలోఫర్ అజ్మీ జాతీయ జండా ఎగురవేశారు. అలాగే సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, సొసైటి చైర్మన్ చల్ల లింగారెడ్డి, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఎఓ అబ్దుల్ మాలిక్, గిరిజన ఎహెచ్ఎస్‌లో హెచ్ఎం లలిత కుమార్, బాలికల హబ్బూస్టల్‌లో వార్డెన్ దేవదేవి, ఎంఇఓ కార్యాయలంలో ఎంఇఓ రవీందర్‌రావు జాతీయ జండా ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిట్ట వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కత్తిస్వామి, బిజెపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు రసమల్ల వెంకన్న, మండలంలోని 43 గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు జాతీయ జండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## మండలంలో ప్రజాపాలన నాలుగు పథకాలు ప్రారంభం



**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో నాలుగు పతకాలు మండలంలో పూరేడుపల్లి గ్రామ పంచాయతీలలో ఆదివారం మండల ఎంపిడిఓ బద్రు నాయక్ అధ్యక్షతన ముఖ్య అతిధిగా అడిషనల్ కలెక్టర్ సంపత్‌రావు ప్రారంభించి గ్రామంలో లబ్దిదారులకు హక్కు పత్రాలు అందజేశారు. రేషన్‌కార్డులు 92 మంది లబ్దిదారులకు, 89 మందికి కార్డులు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు 119 మందికి మొదటి విడతగా 41 కుటుంబాలకు లబ్ది చేకూరింది. ఇందిరమ్మ మహిళా భరోసా 141 మందికి 8 మందిని గుర్తించి చెక్కులు అందించారు. రైతుబంధు లబ్దిదారులకు అందరికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ ప్రజాపాలన నిరంతర ప్రక్రియ అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు తోట రవీందర్, ఏఈఓ చేరాలు, ఏపిఓ అంకుస్, పంచాయతీ సెక్రటరీలు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ మహిళా భరోసా రేషన్‌కార్డులు, లబ్దిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట:** ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని అని ప్రధానోపాధ్యాయులు స్వరూప అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని మహేశ్వరం గ్రామంలో జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు స్వరూప మాట్లాడుతూ స్వాతంత్ర భారతదేశంలో రాజ్యాంగాన్ని మన పూర్వీకులు పెద్దలు ఎంతో అనుభవ పూర్వకంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా తయారు చేయడంతోనే మనం ప్రస్తుతం అన్ని ఫలాలను స్వేచ్ఛగా అనుభవించగలుగుతున్నామన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కూచిపూడి నృత్య కళాకారిణి కాట్రగడ్డ హిమాన్సు చౌదరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జిల్లెల్ల భవాని, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు సరిత, ఉపాధ్యాయులు రమేష్, వేణు బాబు, అర్జున్, కరుణాకర్, రాజేశ్వరి, శ్రీలత‌శ్రీ, రేఖ, గ్రామస్తులు మోర్తాల గోపాల్ రావు, బెంబిరి మలహల్ రావు,మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విదేశాలకు వెళ్తున్న అజయ్ కి సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలం లోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంగ శ్రీలత కుమారస్వామి దంపతుల చిన్న కుమారుడు వంగ అజయ్ పై చదువుల కొరకు లండన్ వెళ్తున్న సందర్భంగా రాఘవరెడ్డిపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, జిల్లా నాయకులు శ్రీనివాస్, మండల నాయకులు వంగ ప్రభాకర్, కోరే చందు, నూనేటి రమేష్, అల్లం ఓదెలు, నానవేణ రాజు, యువనాయకులు దాసరపు శ్రవణ్, రేణుకుంట్ల సుధాకర్, బండారి రామోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ ఎస్సై బొల్లగాని సతీస్ ఉత్తమ సేవా పురస్కారం

**ప్రజాపక్షం/మరిపెడ:** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మరిపెడ ఎస్సై బొలగాని సతీష్‌గౌడ్‌కు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కార ప్రసంశాపత్రాన్ని తీసుకున్నారు. పోలీస్ శాఖలో మండలంలో ఉత్తమ సేవలు అందించినందుకు ఈ పురస్కారాన్ని ప్రభుత్వ విఫ్ డాక్టర్ రాంచంద్రునాయక్, జిల్లాపాలనాధికారి అద్వైత్‌కుమార్ సింగ్ ఎస్సై సతీష్ గౌడ్‌కు అందించారు. ఈసందర్భంగా ఎస్సై సతీష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రసంశాపత్రం అందుకోవడంతో సరిపోలేదని, దీంతో తనపై మరింత బాధ్యత పెరుగుతుందని అన్నారు.

## మండలంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/మంగపేటః** మండలంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మొదటగా స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాలు సమర్పించి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పోదెం మేనక పాఠశాలలో జెండా ఆవిష్కరణ చేయగా పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సూరి అటవీశాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎఫ్ఆర్ఓ అశోక్ కుమార్, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ తోట రమేష్, వైఎస్ఆర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మై ల జయరాంరెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో బద్రునాయక్, త హసీల్దారు కార్యాలయంలో తోట రవీందర్‌లు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు మల్లేశ్వర్‌రా వు, సొసైటీ చైర్మన్ తోట రమేష్, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కా ర్యదర్శులు పలు పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడు కౌన్సిలర్ సాంబయ్య



**ప్రజాపక్షం/ నర్సంపేట :** కాంగ్రెస్ పార్టీలో నిర్మాణాత్మక చురుకైన నాయకుడు కౌన్సిలర్ సాంబయ్య అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ 22వ డివిజన్ కౌన్సిలర్ గా, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా 22వ డివిజన్ ప్రజలు కౌన్సిలర్ విశిష్ట సేవలకు గుర్తింపుగా సన్మాన కార్యక్రమం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సన్మాన సభకు కొయ్యటి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు పాల్గొన్నారు .తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదనంతరం వార్డు ప్రజలు మహిళలు యువకులు విద్యార్థులు శాలువలతో సన్మానించి మెమెంటో అందించారు ఇట్టి సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్, వేముల సారంగం గౌడ్, శ్రీనివాస్ ,కటారి ఉత్తమ్ కుమార్, వేముల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి బాటలో డోర్నకల్ నియోజకవర్గం

## రూ 160 కోట్లతో ఇంటిగ్రేటేడ్ పాఠశాల

**ప్రజాపక్షం/మరిపెడ,దంతాలపల్లి:** కాంగ్రెస్ పాలనలోకి వచ్చకే నిజమైన పెదలకు సంక్షమ పథకాలు సక్రమంగా అందుతున్నాయని.గత పదేళ్లలో నాయకులు పెదప్రజలను మోసం చేసి ప్రజలను మోసగించారని ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు.అదివారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాతిష్టాత్మకంగా ప్రవేశపేటిన నాలుగు గ్యారెంటిలను నియోజకవర్గంలోని మరిపేడ మండలంలోని లూనతత్ తండాలో,దంతాలపల్లి మండలం రామవరం గ్రామంలో రైతుభరోసా,ఆత్మీయభరోసా,నూతన రెషన్‌కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,పథకాలను ప్రారంబించారు.ఈ సందర్బంగా అయాన మాట్లడుతు కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నిక ముందు ఇచ్చిన ప్రకారం ప్రథకాలను అమలు చేస్తుందని చేప్పారు.గత ప్రభుత్వం తుతుమంత్రంగానే ఇండ్లు ఇచ్చిందన్నారు.కాని కాంగ్రేస్ ప్రభుత్వలో అర్హత గల ప్రతి పెద వారికి ఇండ్లు ఇస్తుందన్నారు.పథకాల్లో పారదర్శకతే కాంగ్రేస్ లక్ష్యంఅన్నారు.అర్హతగల జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లులో అవకాశం కాల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ జిల్లా నాయకులు ఒంటికోమ్ము యుగేందర్ రెడ్డి,మండలాధ్యాక్షలు పెండ్లి రఘువిరరెడ్డి,తాజోద్దిన్,గుగులోతు రవి



నాయక్,అప్షల్,నర్సింహులపేట మండల పిఏసిఎస్ చెర్మన్ సంపేట రాము,తోర్రూర్ మర్కెట్ కమీటి వైస్ చెర్మన్ గుగులోతు భట్టు నాయక్,తహసిల్ధార్ చంద్ర రాజేశ్వర్,ఎంపిడివో వివేక్రమ్,ఎంపివో అస్షర్ పాష,తండ చిన్న రాములు,ఎరుకోండ యకన్న,సతీస్,ఎపిఎం సంగ ఉపేందర్,వేంకన్న,తదితరులు పాల్గోన్నారు.

# విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు అందుకున్న శ్రీవర్దన్



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఇంటింటా ఇన్నోవేషన్ టీజీఐసీ కార్యక్రమంలో భాగంగా అడ్వాన్స్ అంబులెన్స్ నావిగేషన్, కమ్యూనికేషన్ సిస్టం నందు అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన సీనియర్ అడ్వకేట్ రాధారం శ్రీనివాస్ కుమారుడు శ్రీ వర్ధన్ అవార్డును అందుకున్నారు. ఆదివారం రిపబ్లిక్ డే ఉత్సవాల్లో భాగంగా శ్రీ వర్ధన్ కు గ్రామపంచాయతీ ఆవరణలో కార్యదర్శి బుచ్చిరెడ్డి అందజేశారు. అనంతరం శ్రీ వర్ధన్ ని పలువురు గ్రామ ప్రముఖులు విద్యాభిమాను గ్రామస్తులు యువకులు శ్రీ వర్ధన్ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# పీఏసీఎస్ పాలకవర్గం భాస్కర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికైన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి, పాక్స్ డైరక్టర్ కావటి భాస్కర్ యాదవ్‌ను ఆదివారం మండలంలోని పీఏసీఎస్ కంచనపల్లి పాలకవర్గం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, వైస్ చైర్మన్ మూడ్ ధర్మ, సభ్యులు అయిత జయ రాములు, మహేష్, ఇల్లందుల రవి, సౌందర్య, ఇంచార్జి సీఈవో ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సాక్షిగా మటన్ అమ్మకాలు



**ప్రజాపక్షం/నెక్కొండ:** జాతీయ దినోత్సవాలను పురస్కరించుకొని ఆగస్టు 15 జనవరి 26 అక్టోబర్ రెండు ఈ రోజులలో ప్రభుత్వం మద్యం దుకాణాలు మటన్ చికెన్ షాపులను బంద్ చేస్తుంది కానీ ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవం రోజు వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం పక్కన యదేచ్ఛగా మటన్ అమ్మకాలు కొనసాగాయి పక్కనే జాతీయ జెండాను అన్ని వర్గాల నాయకులు ఆవిష్కరించారు. అధికారులు కానీ రాజకీయ నేతలు కానీ ఏ ఒక్కరూ ఈతతాంగాన్ని గమనించ కపోవడం కొసమెరుపు

# సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్యులు ముందంజ

## జిల్లా అధ్యక్షులు ప్రమోద్‌కుమార్



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** సామాజిక సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్యులు ఎప్పుడు ముందుంటారని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం హాల్‌లో ఆర్యవైశ్య సంఘం మండలశాఖ నూతన కమిటి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జఫర్‌గడ్, పాలకుర్తి, నర్మెట మండల శాఖల నూతన కార్యవర్గాలు ఎన్నికైనట్లు వివరించారు. అనంతరం నూతన అధ్యక్షులు అంచూరి యుగంధర్, కార్యదర్శి దాంశెట్టి సోమన్న, కోశాధికారి ఇమ్మడి అశోక్, ఉపాధ్యక్షులుగా రేవూరి రమేష్, దొడ్డ రమేష్, బజ్జూరి సంతోష్, బజ్జూరి సుధీర్, సహాయ కార్యదర్శులుగా బెలిదె హరిశంకర్, ఇమ్మడి అనిల్‌కుమార్, బోనగిరి నాగరాజు, సలహాదారులుగా చిట్టిమళ్ళ కృష్ణమూర్తి, గందె సీతారాములు, పాలకుర్తి రాజన్న, రేవూరి రమేష్, మండల మహిళ సంఘం అధ్యక్షురాలిగా అంచూరి కమల, కార్యదర్శిగా దొడ్డ శ్రావ్య, కోశాధికారిగా దొడ్డ ఉమారాణి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రేవూరి రమేష్, బోనగిరి శ్రవణ్‌కుమార్, గన్ను నర్సింహులు, జొన్నల రాజేశ్వర్, బిక్షపతి, సోమన్న, సరాబు ఆంజనేయులు, రవీందర్, ప్రసాద్, సోమయ్య, రంగయ్య, మంజునాథ్, రాములు, వరూధిని, అనూజ, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉమ్మడి వరంగల్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ వినయ్‌కృష్ణారెడ్డి, జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు తెలియజేశారు. ఆదివారం ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ వినయ్‌కృష్ణారెడ్డి, జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు విచ్చేసి రైతు భరోసా పథకం కింద ఎంపికైన 526 మంది, కొత్త రేషన్‌కార్డులు56 మందికి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్



మహ్మద్ మౌసిన్, మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, మండల వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహశిల్దార్ చుంచు శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, మార్కెట్ డైరక్టర్ తోటకూర రమేష్, శవణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన పథకాలు ప్రారంభం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల మైదానంలో ప్రజాపాలన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఇటీవల గ్రామ సభ ద్వారా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రోసీడింగ్‌లు అందజేసారు.సభా ప్రాంగణంలో ముందుగా ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం వినేందుకు ఎఇడి స్క్రీన్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తహసీల్దార్ ఆర్.ప్రవీణ్ కుమార్, ఎంపిడిఒ వీరేశం, వ్యవసాయాధికారి పద్మ, మండల పంచాయితీ అధికారి నాగరాజు, అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో కిషన్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రావణ్ కుమార్, పశు వైద్యశాలలో వైద్యాధికారిని శృతి, ప్రాథమిక సహకార కేంద్రంలో చైర్మన్ రామచంద్రారెడ్డి, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో వీరభద్రం, జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో హెచ్ఎం గారే కృష్ణమూర్తిలతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, అమరవీరుల స్థూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అన్ని గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు.

# రఘునాథపల్లి మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ దూదిమెట్ల నరేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, తహశిల్దార్ కార్యాలయం వద్ద తహశిల్దార్ మహ్మద్ మోసిన్, వ్యవసాయ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్‌రెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, డిప్యూటి తహశిల్దార్ చుంచు శంకర్, పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న రెవెన్యూ అధికారులు

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు గుర్తించి అందించేప్రతిభ పురస్కారాలు ఆత్మకూర్ మండల రెవెన్యూ అధికారులకు దక్కాయి ఆత్మకూర్ తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న జగన్మోహన్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న పొను గోటి సతీష్ లకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ, నగర మేయర్ గుండు సుధారాణి చేతుల మీదుగా ఆదివారం పురస్కారాలను అందుకున్నారు.

# ఉద్యోగుల ఉత్తమ సేవలకు ప్రశంస పత్రాలు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందించారు. భీమదేవరపల్లి మండలంలో పనిచేస్తున్న తహసీల్ధార్ ఆర్.ప్రవీణ్ కుమార్, వంగర పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ కూన యాదగిరి, గట్లనర్సింగాపూర్ ఏఎన్ఎం స్వరూపరాణి, ములుకనూరు 6వ అంగన్వాడీ టీచర్ చుంచు రజిత ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ, మేయర్ గుండు సుధారాణి చేతులమీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు.

# విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని గురకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రుత్విక్,గౌతం,ప్రనవ్‌లు శుక్రవారం హనుమకొండలోని లష్కర్ బజారులోని ప్రభుత్వపాఠశాల లో నిర్వహించిన జిల్లా స్థాయి స్కిట్ పోటీలలో మొదటి బహుమతి సాధించిన వారికి ఆదివారం 76 వఘనతంత్రదినోత్స వేడుకల సంధర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్య,వరంగల్ పోలీస్‌కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝూ తో బహుమతలు అంధించారు.

# ఏకశిల డీజీ స్కూల్ లో గణతంత్ర దినోత్సవం వేడుకలు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ లో శివనగర్‌లోని ఏకశిల డిజి స్కూల్ లో 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు వివిధ వేషధారణలో వారి వారి నాట్యకళా రీతులను , జాతీయ గీతాలాపనలతో అందరిని ఆకట్టుకున్నారు. వారి ఉపన్యాసాలతో, పాటలతో అందరిని అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ లవ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

# ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** రాష్ట్రంలో ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని కావేరి సీడ్స్ విత్తన సంస్థ అధినేత గుండవరపు భాస్కర్ రావు అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 76వ గణతంత్ర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో భాస్కర్ రావు మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానని చెప్పారు. విద్యార్థులు ఇంగ్లీష్‌లో చేసిన ప్రసంగం విని సంతోషం వ్యక్తంచేసారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారిని బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదు

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి:** సంక్షేమ పథకాల ఎంపికలో పేదలకు అన్యాయం చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా రైతు, ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 146, రేషన్ కార్డులు 6, రైతు భరోసా 702,రైతు ఆత్మీయ భరోసా 6 సంక్షేమ పథకాలు మంజురైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన అనేది నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని తెలిపారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు స్వీకారం చుట్టిందని అన్నారు. ప్రజలు సమన్వయంతోని ఉండాలని, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. అన్నదాతలకు అధికంగా చేయూతనిస్తు పెట్టుబడి సహాయం కింద ఏటా 12,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనాతికాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రామంలో ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి, మండల స్పెషల్ ఆఫీసర్ నాగమణి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, వ్యవసాయ అధికారి వీరభద్రం, గ్రామ స్పెషల్ ఆఫీసర్ అనూష, పాక్స్ చైర్మన్ రామచంద్రారెడ్డి, తొర్రూరు మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఎంపీఓ ప్రకాష్, ఏపీఓ కుమార్, బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యనాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణ మాచార్యులు, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, పెండ్లి మహేందర్ రెడ్డి, ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత యూనిఫామ్ అందజేత

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా రిపబ్లిక్ డేను పురస్కరించుకుని జనగామలోని ధర్మకంచలోని పరేడ్ గ్రౌండ్‌లో వైద్య, ఆరోగ్య శాఖ ఆంబులెన్స్ డ్రైవర్లకు జిల్లా రవాణా అధికారి జీవీ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత యూనిఫామ్‌ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ కానిస్టేబుల్స్ వెంకటేష్, సమద్, హోంగార్డ్‌లు శ్రీనివాస్, రణదీర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** 76వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జెడ్పీ సీఈవో మాధురీషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె అందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కోర్టులో...**

గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రవీంద్రశర్మ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి విక్రమ్, సీనియర్ సివిల్ జడ్జి సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి శశి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కుమార్, కె సందీప, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తహశిల్దార్ కార్యాలయంలో తహశిల్దార్ నాగేశ్వర చారి జెండాను ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీదేవి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, గ్రామ పంచాయితిలో కార్యదర్శి భాగ్యలక్ష్మి, వివిధ పార్టీల అధ్యక్షులు, యువజన సంఘాలు, యూనియన్ నాయకులు జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో అర్జుల మధుసూధన్‌రెడ్డి, బృంగి శివకుమార్, పింగిలి ఇంద్రారెడ్డి, ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల పంపిణీ ఆట మొదలైంది



**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం తొలిసారిగా ఇందిరమ్మ గృహాలు, భూమిలేని నిరుపేదలకు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000 ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఈ నాలుగు పథకాలు ఈ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలోని నిరుపేదలను గుర్తించి వారికి ఈ పథకాలు అందిస్తున్నామని ఇలా రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పథకాల పంపిణీ ఆట మొదలైందని కాంగ్రెస్ పార్టీ జోరును ఎవరు అప లేరని ఆదివారం మండలంలోని బులికొండలో లబ్ధిదారుల పంపిణీ కార్యక్రమం నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని బొల్లి కొండలో సంక్షేమ పథకాల పంపిణీ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేపథకాలు

రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి.

**ప్రజాపక్షం / వేలేరు :** కాంగ్రేస్ ప్రభుత్వం పార్టీల కతీతంగా బడుగుబలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా అనునిత్యం పేదల సంక్షేమంకోసం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని శాలపల్లి గ్రామంలో మండలస్పెషల్ ఆఫీసర్ మల్లయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా హాజరై మాట్లాడారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేకసంక్షేమ పథకాలను ప్రవేషపెట్టి నేడు 76 వరాజ్యాంగ దినోత్సవం సంధర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి రైతుభరోస,ఆత్మీయ భరోస,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్‌కార్డులకు సంబందించిన నాలుగు పథకాల ప్రారంభోత్సవం సంధర్భంగా గ్రామంలో అర్హులైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. కాంగ్రేస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను విడుతలవారిగా అర్హులైన ప్రతిఒక్కరికి అందించడం జరుగుతోందని అన్నారు.కార్యక్రమంలో మండలతహశీల్దార్ కోమి,ఎంపిడిఒ లక్ష్మి ప్రసన్న,ఎంపిఒ విమల,ఎఒ కవిత,ఎఇ రూపాదేవి,గ్రామస్పెషల్‌ఆఫీసర్ స్రవంతి, గ్రామకార్యదర్శి,డిటి వేణుగోపాల్,ఆర్ఐ సురేందర్,టిఎ రేణుక వేలేరు మండలకాంగ్రేస్ పార్టీ నాయకులు బిల్ల యాదగిరి,ఎండి సద్దాంహుస్సేన్,రణధీర్ రెడ్డి,సంపత్,కూరపాటి అశోక్ గ్రామస్తులు వివిధప్రభుత్వశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



**ప్రజాపక్షం/కొడకండ్ల:** పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్య యశస్వినిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నీలిబండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎపుడు పేదల, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి నిబద్దతతో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలలో ఘనంగా 76వ ఘనతంత్రదినోత్సవ వేడుకలు నిర్వహించగా మండలకేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కోమి,ఎంపిడిఒ కార్యాలయంలో మండలస్పెషల్ ఆఫీసర్ మల్లయ్య,పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సురేష్,పశువైద్యశాలలో పశువైద్యఅధికారి నోముల రణధీర్‌రెడ్డి,ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో డా,మేఘన,ఐకెపిలో జయసుధ,కెజిబివిలో స్పెషల్‌ఆఫీసర్ స్రవంతి,గురకులంలో అజయ్ తదితరులు 76వ ఘనతంత్రదినోత్సవం జాతీయ జెండాను ఆవిష్కరించగా తహశీల్దార్ కోమి పాఠశాల విద్యార్థులకు పెన్నులు,నోటుబుక్కులు పంపిణీ చేయగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాజన్న ఆద్వర్యంలో ప్రముఖవ్యాపారవేత్త అయిత శ్రీనివాస్ 5,వేల రూపాయలు పాఠశాల చైర్మన్ రాణి 2 వేల రూపాయలు డోనెట్ చేయగా క్రీడలలో పాల్గొన్నవిధ్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది ఘనతంత్రదినోత్సవ కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మి ప్రస్న,ఎంపిఒ విమల, మండలవిద్యాశాఖ అధికారి ఎం చంద్రమౌళి వివిధపార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మోషన్ కాలేజీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హన్మకొండ నయీమ్ నగర్‌లోని మోషన్ ఐఐటీ,నీట్ ఇన్స్టిట్యూట్ లో 76వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోషన్ ఐఐటి, నీట్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డాక్టర్. బి ఆర్.అంబేద్కర్ భారత ప్రజల ఆరాధ్య పురుషుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, కోటా ఫ్యాకల్టీ అనూప్ కపూర్, సాయిల్ కత్యాల్, ప్రదీప్ పాఠక్, రామన్, సురేందర్, కాలేజీ స్టాఫ్ రాజు, సుమన్, రవీందర్, నాగరాజు, శ్రీకాంత్, శశి, శివ, అనిల్, అరుణ, శిల్ప, అర్చన, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## డిస్నీల్యాండ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా డిస్నీల్యాండ్ పాఠశాల నందు 850 మంది విద్యార్థులు 100 మంది టీచర్లతో యాజమాన్యం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. అద్భుతమైన పిరమిడ్ ఆకృతులతో పాటు అద్భుతమైన బైక్ స్టంట్, కార్ స్టంట్, ఫైర్ తో ఉన్న బ్రిక్స్ ని ఒంటి చేతితో పగలగొట్టి, కరాటేలో అద్భుతమైన విన్యాసాలతో పాటు దేశ భక్తి గీతాలకు డాన్స్ లు చేసి సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించి అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మి నివాసం, బాలుగు శోభారాణి, దయ్యాల రాకేష్ భాను, దయ్యాల దినేష్ చందర్, బాలుగు పవన్, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికీ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/సంగెం:** రాష్ట్రంలో 20 ఏళ్లు ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని షాపురం గ్రామాన్ని పైలట్ గ్రామంగా అధికారులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 39 మంది, రైతులు భరోసాకు 667 మందికి, రేషన్ కార్డు 196 మందికి, ఇందిరమ్మ ఇళ్లు 124 మందికి లబ్ధిదారులకు మంజూరు పత్రాన్ని అందచేశారు. ఈ గ్రామంలో అర్హులైన వారందరికీ మంజూరు పత్రాలు ఇవ్వడంతో వంద శాతం పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రమేశ్, తహసీల్దారు రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్, ఏఓ యాకయ్య, ఎంపీఓ కొమురయ్య, సివిల్ సప్లై డీటీ మధుసూదన్, ఎస్సై నరేశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి రమేశ్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు రమేశ్, కేశవులు, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్‌నాయక్, నాయకులు నరహరి, ఏపీఆర్ రాజు అవినాష్ నాయక్, పులి సాంబయ్య, శ్రీకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రిపబ్లిక్ డే..



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలంలోని అన్ని కార్యా లయాల్లో రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాలు ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కమలాద్రి, ఎంపీ డీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై మధుకర్‌రెడ్డి, పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ వెంక టరాంరెడ్డి, ఆసుపత్రి వద్ద డాక్టర్ సాయిసౌమ్య, ఎంఈఓ కార్యా లయం వద్ద ఎంఈఓ బుచ్యానాయక్‌లతో పాటు పలు కార్యాలయా ల వద్ద, పాఠశాలల వద్ద జాతీయ జెండాలు ఎగురవేసి ఘనంగా జరిపారు.